# యవ్వనస్తులకో మాట!

వినటానికి విడ్డురంగా వున్నా మనజీవితంలోని ప్రాముఖ్యమైన నిర్ణయాలు మనము యవ్వన దశలో తీసుకుంటాము.

ఉదాహరణకు

*1* . ఏ వృత్తిలో స్థిరపడాలో!

*2* . ఎవరని పెండ్లి చేసుకొని స్థిరపడాలో!

*3* . ఏక్కడ జీవించాలో!

*4* . ఎప్పుడు దేవునికి ఈ జీవితాన్ని అప్పగించాలో!

- ✓ యవ్వన దశలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తును మార్చివేస్తాయి, కనుక యవనులు సరిఅయిన సమయములలో సరిఅయిన నిర్ణయాలు తీసు కోవాలి!

- ✓ యవ్వన దశలో విత్తిన విత్తనములు పంట మనము వృధాప్యములో కోస్తాము.

సొలొమోను తన సొంత చెడు అనుభవంతో, తాను జీవించి నట్టు ఇతరులు జీవించవద్దని తెలియచేస్తున్నాడు.

## ప్రసంగి *12 : 1 - 2*

*1* .దుర్దినములు రాకముందేఇప్పుడు వీటియందు  నాకు సంతోషము లేదని నీవు చెప్పు సంవత్సరములు రాకముందే,

*2* .  తేజస్సునకును సూర్య చంద్ర నక్షత్రములకును చీకటి కమ్మకముందే, వాన వెలిసిన తరువాత మేఘములు మరల రాకముందే, నీ బాల్యదినములందే నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొనుము.

> దుర్దినములు రాకముందేఇప్పుడు వీటియందు  నాకు సంతోషము లేదని నీవు చెప్పు సంవత్సరములు రాకముందే,

>  నీ బాల్యదినములందే నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొనుము.

యవ్వనస్తులు కంటికి నచ్చినవి చెయ్యటం, మనసుకు నచ్చినట్టు జీవించటం చివరకు నాశనానికి నడిపిస్తుంది, ఒక దినాన దేవునికి లెక్క చెప్పవలసి యున్నది.

ప్రసంగి *11 : 9 - 10*

*9*  యవనుడా, నీ యవనమందు సంతోషపడుము, నీ యవనకాలమందు నీ హృదయము సంతుష్టిగా ఉండ నిమ్ము, నీ కోరికచొప్పునను నీ దృష్టియొక్క యిష్టము చొప్పునను ప్రవర్తింపుము; అయితే వీటన్నిటిని బట్టి దేవుడు నిన్ను తీర్పులోనికి తెచ్చునని జ్ఞాపక ముంచుకొనుము;

*10*  లేతవయస్సును నడిప్రాయమును గతించిపోవునవి గనుక నీహృదయములోనుండి వ్యాకులమును తొలగించుకొనుము, నీ దేహమును చెరుపుదాని తొలగించుకొనుము.

సొలొమోను ఒక రాజ కుమారునిగా తన కిష్టమొచ్చిన రీతిగా జీవించినను చివరకు ఆ బ్రతుకు వ్యర్థముగా గుర్తించెను.

> నీకు తెలిసిన రెస్టారెంట్ గురించి నీ స్నేహితునికి చెప్పుట

# *1. ఏ విధమైన వృత్తిని కోరుకుంటున్నావు?*

ఒక వ్యక్తి యొక్క గుణశీలం మొక్కలోనే సరిచెయ్యవలెను, చిన్న వయసులో సరి చెయ్యని విషయాలు పెద్దవయసులో మార్చుట కష్టము అని గమనిద్దాం!

> చిన్న వయసులో పెన్సిల్ దొంగ, పెద్దవాడయ్యాక గజ దొంగగా మారాడు, ఊరికంభం వద్ద తన తప్పుతెలుసుకొని తన తల్లి చెవుని కొరికాడు.

> *30* రోజుల మర్రి చెట్టును సరిచేయటం సులువు అదే చెట్టును *30* సం, లకు సరిచేయుట కుదరదు.

కీర్తనలు *11:3*
పునాదులు పాడైపోగా నీతిమంతులేమి చేయగలరు?

దేవుని చిత్తమును ఎరగాలి, ఆయన మనదినములను తన పుస్తకములో రాసియున్నాడని మనము తెలిసి కోవాలి

కీర్తనలు *139 :16*
నేను పిండమునై యుండగా నీ కన్నులు నన్ను చూచెను నియమింపబడిన దినములలో ఒకటైన కాకమునుపే నా దినములన్నియు నీ గ్రంథములో లిఖితము లాయెను.

## 2. జీవిత భాగస్వామి విషయంలో.

క్రీస్తును వెంబడించే విషయంలో నిర్ణయం తీసుకున్న తరువాత, వృత్తి పరమైన నిర్ణయం తీసుకున్న తరువాత మనం తీసుకునే నిర్ణయం జీవిత భాగస్వామి విషయంలో.

> నీవు ప్రేమించే వ్యక్తి నిన్ను దేవునికి దగ్గరగా తేగలదు లేదా దూరముగా తీసుకుపోగలదు.

> దేవుని ప్రేమించిన ఒక సహోదరి తన డెంటల్ కోర్స్ పూర్తి చేసేలోగా ఒక అన్యుణ్ణి చేసుకొని దేవుని విడిచి పెట్టింది.

> అవిశ్వాసులతో ప్రేమ దేవుని చిత్తం కాదు అని గుర్తించాలి.

*2 కొరింథీ 6 : 14 - 15*

*14 మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమిపొత్తు?*

*15 క్రీస్తునకు బెలియాలుతో ఏమి సంబంధము? అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది?*

నీతికి అవినీతితో
వెలుగుకు చీకటితో
క్రీస్తునకు సాతానుతో
విశ్వాసికి అవిశ్వాసితో పాలెక్కడిది.

సామెతలు *23:26*

నా కుమారుడా, నీ హృదయమును నాకిమ్ము నా మార్గములు నీ కన్నులకు ఇంపుగా నుండనిమ్ము,

# 3 . ఏక్కడ జీవించాలో!

స్థలమును బట్టి తాను ఎన్నుకున్న స్థలము మంచిదని లోతు తలంచెను

ఆదికాండము 13 : 10

10  లోతు తన కన్నులెత్తి యొర్దాను ప్రాంతమంతటిని చూచెను. యెహోవా సొదొమ
గొమొఱ్ఱా అను పట్టణములను నాశనము చేయకమునుపు సోయరుకు వచ్చువరకు
అదంతయు యెహోవా తోటవలెను ఐగుప్తు దేశమువలెను నీళ్ల పారు దేశమైయుండెను.

11  కాబట్టి లోతు తనకు యొర్దాను ప్రాంతమంతటిని ఏర్పరచుకొని తూర్పుగా
ప్రయాణముచేసెను. అట్లు వారు ఒకరి కొకరు వేరై పోయిరి.

12  అబ్రాము కనానులో నివసించెను. లోతు ఆ మైదానమందున్న పట్టణముల
ప్రదేశములలో కాపుర ముండి సొదొమదగ్గర తన గుడారము వేసికొనెను.

13  సొదొమ మనుష్యులు దుష్టులును, యెహోవా దృష్టికి బహు పాపులునై యుండిరి.

- లోతు దేవుని వాగ్దానము కలిగివున్న అబ్రాహామును విడిచెను

- మనంకూడా నివసించే స్థలములను గూర్చి దేవుని చిత్తమును తెలిసి కొండి యుండాలి

# ఎప్పుడు దేవునికి మన జీవితాన్ని ప్రభువుకివ్వాలి?

ప్రసంగి *12 : 1 - 2*

*1* .దుర్దినములు రాకముందేఇప్పుడు వీటియందు నాకు సంతోషము లేదని నీవు చెప్పు సంవత్సరములు రాకముందే,

*2* . తేజస్సునకును సూర్య చంద్ర నక్షత్రములకును చీకటి కమ్మకముందే, వాన వెలిసిన తరువాత మేఘములు మరల రాకముందే, నీ బాల్యదినములందే నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొనుము.

పాపము యొక్క బీజము - నా జీవితం నా ఇష్టం

*Act 13:44* మరుసటి విశ్రాంతిదినమున దాదాపుగా ఆ పట్టణ మంతయు దేవుని వాక్యము వినుటకు కూడివచ్చెను.

*Act 13:45* యూదులు జనసమూహములను చూచి మత్సరముతో నిండుకొని దూషించుచు, పౌలు చెప్పినవాటికి అడ్డము చెప్పిరి.

*Act 13:46* అప్పుడు పౌలును బర్నబాయు ధైర్యముగా ఇట్లనిరిదేవుని వాక్యము మొదట మీకు చెప్పుట ఆవశ్య కమే; అయినను మీరు దానిని త్రోసివేసి, మిమ్మును మీరే నిత్యజీవమునకు అపాత్రులుగా ఎంచుకొనుచున్నారు

సన్మార్గములో నడుచుట మనచేతిలో లేదు మనకు దేవుని ఆనుకునే మనసు కావాలి

*Jer 10:23* యెహోవా, తమ మార్గము నేర్పరచుకొనుట నరులవశములో లేదనియు, మనుష్యులు తమ ప్రవర్తనయందు సన్మార్గమున ప్రవర్తించుట వారి వశములో లేదనియు నేనెరుగుదును.

మన దుష్ట స్వభావాన్ని మనమే మార్చుకోలేము , మనకు యేసయ్య కావలి.

*Jer 13:23* కూషుదేశస్థుడు తన చర్మమును మార్చు కొనగలడా? చిరుతపులి తన మచ్చలను మార్చుకొనగలదా? మార్చుకొనగలిగినయెడల కీడుచేయుటకు అలవాటుపడిన మీరును మేలుచేయ వల్లపడును.

మనకు నచ్చిన హీరోలు హీరోయిన్లు మన బ్రతుకులను మార్చలేరు

*Pro 23:17* పాపులను చూచి నీ హృదయమునందు మత్సరపడకుము నిత్యము యెహోవాయందు భయభక్తులు కలిగి యుండుము.

*Pro 24:1* దుర్జనులను చూచి మత్సరపడకుము వారి సహవాసము కోరకుము

*Pro 24:19* దుర్మార్గులను చూచి నీవు వ్యసనపడకుము భక్తిహీనులయెడల మత్సరపడకుము.

# 4. మనకు దేవుని కృప కావలి

*1Ti 1:13* నన్ను బలపరచిన మన ప్రభువైన క్రీస్తు యేసుకు కృతజ్ఞుడనై యున్నాను. తెలియక అవిశ్వాసము వలన చేసితిని గనుక కనికరింపబడితిని.

*1Ti 1:14* మరియు మన ప్రభువుయొక్క కృపయు, క్రీస్తు యేసునందున్న విశ్వాసమును ప్రేమయు, అత్యధికముగా విస్తరించెను.

*1Ti 1:15* పాపులను రక్షించుటకు క్రీస్తుయేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మతగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్య మైనదియునై యున్నది. అట్టి వారిలో నేను ప్రధానుడను.

## యేసయ్య పాపము లేనివాడుగా ఉండెను.

*Heb 4:15* మన ప్రధానయాజకుడు మన బలహీనతలయందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను.

*Heb 4:16* గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయముకొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనమునొద్దకు చేరుదము.